అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి : ప్రజాపాలన గ్రామ సభలో ప్రజలు అందించిన దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

కొండమల్లేపల్లి, జనవరి 4 : ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేసి అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ఆయన పాల్గొని అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క దరఖాస్తులోనే పథకాలకు సంబంధించిన వివరాలు ఉండడంతో అవన్నీ ఒకే సారి అమలవుతాయన్నారు. కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, తాసీల్దార్ దివ్యారెడ్డి, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎంఎ సీరాజ్‌ఖాన్, ఉప సర్పంచ్ గంధం సురేశ్, ఉట్కూరి వేమన్‌రెడ్డి, నాయినీ ప్రభాకర్‌రెడ్డి, అందుగుల ముత్యాలు, బక్కలయ్య, ఎంఎ ఖైసర్‌ఖాన్, జగదీశ్ పాల్గొన్నారు.

దరఖాస్తులన్నీ ఆన్‌లైన్ చేయాలి

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

పెద్దవూర, జనవరి 4 : అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొత్తలూరు గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాపాలనలో తీసుకున్న ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఇటీవల నిడమనూరు వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరి, కొత్తలూరు సర్పంచ్ నూలక శోభారమణారెడ్డి, నాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, కర్ణ కార్తీక్‌రెడ్డి, రమేశ్, పగడల నాగరాజు పాల్గొన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి, ముడిమల్ల బుచ్చిరెడ్డి, పోతనబోయిన శ్రీనివాస్, నర్సిరెడ్డి, చిలుముల శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్/చిట్యాల : అర్హులందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ మండలం కల్మెర, కురుమర్తి, చిట్యాల మండలం వెల్మినేడు గ్రామాల్లో గురువారం జరిగిన ప్రజా పాలనలో మాట్లాడారు. అభయ హస్తం పథకంతో ప్రతి ఇంటికి లబ్ధిచేకూరుతుందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, మండల నోడల్ అధికారి విజేయేందర్‌రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ చిన వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ ధనమ్మ సర్పంచులు, తాసీల్దార్ దశరథ, ఎంపీటీసీ స్వరూప పాల్గొన్నారు.

పెద్దవూర మండలం కొత్తలూరులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

కట్టంగూర్ : కల్మెర ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, నాయకులు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 4: విద్యారంగ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. కోర్టులో ఉన్న కేసులు సత్వరమే పరిష్కరించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు కల్పించేలా తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, సభ్యులు బక్కా శ్రీనివాసచారి, మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, అడావత్ చిన వెంకన్న, చంద్రశేఖర్, వేదశ్రీ, కట్ల మధుసూదన్, పాల్వాయి శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, సామ సైదులు, శివ, నాగయ్య, పులి సత్యనారాయణ, శ్యామ్‌కుమార్, కోటానాయక్, నెహ్రూ, ప్రశాంతి, హరిణి పాల్గొన్నారు.

గ్రామ సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వేములపల్లి : మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో, మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, సర్పంచులు మజ్జిగపు పద్మ, చిర్ర మల్లయ్య యాదవ్, ఎంపీటీసీలు పల్లా వీరయ్య, చల్లబొట్ల చైతన్య, ఎంపీడీఓ జానయ్య, డీటీ నిర్మలాదేవి, నాయకులు పాల్గొన్నారు.

నేడు నల్లగొండలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 3 : నల్లగొండ పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బస్టాండ్, అన్సారీకాలనీ, డాక్టర్స్‌కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మాడ్గులపల్లిలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేస్తున్న ఎంఈఓ, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు

అడవిదేవులపల్లి/దామరచర్ల/మాడ్గులపల్లి, జనవరి 4 : అడవిదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలతో పాటు దామరచర్ల జడ్పీహెచ్ఎస్‌లో, మాడ్గులపల్లి మండలంలోని చెర్వుపల్లి, మాడ్గులపల్లి, ఇందుగుల, ఆగామోత్కూర్, పాములపాడు జడ్పీహైస్కూల్‌తోపాటు కుక్కడంలోని కేజీబీవీ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. వేములపల్లి మండలం రావులపెంట, వేములపల్లి, శెట్టిపాలెం, సల్కునూరు, ఆమనగల్లు ఉన్నత పాఠశాలలతోపాటు వేములపల్లి కేజీబీవీలో కూడా అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, ఫౌండేషన్ సభ్యులు మెండె వెంకట్, అంబటి శ్రీనివాస్, ఎలకపల్లి మహేశ్, కంచర్ల రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు అబ్బాస్, నాగలక్ష్మి, పిచ్చయ్య, విజయ, సునీత, భూపాల్‌రెడ్డి, శేషగిరి, లక్ష్మారెడ్డి, వేణుగోపాలస్వామి, రమేష్, సత్యనారాయణ, యోగేశ్వరచారి, ఇంతియాజ్, కేజీబీవీ ఎస్ఓ ఆరుణ పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలంలోని హాలియా, యాచారం, చల్మారెడ్డిగూడెం, చింతగూడెం, పులిమామిడి, మారేపల్లి, కొత్తపల్లి, కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.

ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

- ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి

బాలల హక్కులపై సభ్యులకు వివరిస్తున్న జిల్లా అధికారి విద్య

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 4 : గ్రామాల్లో నెలకొన్న ప్రజాసమస్యలపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అంతకు ముందు తమ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై సర్పంచులు సభ దృష్టికి తీసుకొచ్చారు. గొర్రెల యూనిట్లకు డీడీలు చెల్లించిన వారికి గొర్రెలు అందించాలని సర్పంచులు సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధికారి విద్య బాలల హక్కులు, వాటి పరిరక్షణపై వివరించారు. సర్పంచుల పదవీ కాలం ముగుస్తుండడంతో వారిని మండల పరిషత్ తరపున సన్మానించారు. సమావేశంలో ఎంపీడీఓ దేవిక, గుడిపల్లి తాసీల్దార్ శ్రావణ్, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

హాలియా, జనవరి 4 : అనుముల మండలం రామడుగు గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భ్రమత (23) గురువారం తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రామడుగు గ్రామానికి చెందిన దొండేటి సైదిరెడ్డికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు పోస్టల్ శాఖలో ఉద్యోగి కాగా కూతురు భ్రమత బెంగళూరులోని సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్నది. నెలలో 15 రోజులు ఆఫీసుకు వెళ్తుండగా మరో 15 రోజులు ఇంట్లోనే ఉండి వర్క్‌ఫ్రంహోం విధులు నిర్వహిస్తున్నది. గురువారం తల్లిదండ్రులు పొలం పనుల నిమిత్తం, అన్న ఉద్యోగానికి వెళ్లగా భ్రమత ఇంట్లో ఒంటరిగా ఉంది. ఏమైందో ఏమో గానీ భ్రమత ఇంట్లో రేకుల రాడ్డుకు చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి సైదిరెడ్డి మధ్యాహ్న భోజనం కోసం ఇంటికి రాగా కుమార్తె ఇంటి రేకుల ఐరన్‌పైపునకు చున్నీతో వేలాడుతూ కనిపించింది. ఆమె ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శోభన్‌బాబు తెలిపారు.

చౌటుప్పల్‌లో 10 రూపాయలకే భోజనం

భోజన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జనవరి 4 : నిరుపేదలకు సేవ చేయడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం చౌటుప్పల్‌లో హెచ్ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన రూ.10 భోజన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలితీర్చేందుకు ట్రస్టు ముందుకు రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగెఅరుణాబాలకృష్ణాగౌడ్, ట్రస్ట్ చైర్మన్ బొల్లోజు శ్యాంకుమార్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, మలిగె మల్లేశ్, బస్వయ్య, చెరుకు లింగస్వామి గౌడ్, ఎరుకల సాయికుమార్, కరీం, పాల్గొన్నారు.

ఆడపిల్లలను ఉన్నత స్థాయికి ఎదుగనివ్వండి

- ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీగంగాధర్‌రావు

నకిరేకల్ : మాట్లాడుతున్న ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి, పక్కన ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాళ్

నకిరేకల్, జనవరి 4 : ఆడపిల్లలను ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీగంగాధర్‌రావు సూచించారు.మండలకేంద్రంలో గురువారం బాలికల హైస్కూల్‌లో నిర్వహించిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి మగవాడు స్త్రీ పట్ల గౌరవంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాళ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేడు, రేపు తాగునీటి సరఫరాలో అంతరాయం

దేవరకొండ, జనవరి 4 : ఈ నెల 5,6 తేదీల్లో దేవరకొండ పట్టణంలో తాగునీటి సరఫరాను బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాపూజీనగర్ వద్ద ఉన్న పంపింగ్‌హౌస్ మోటర్ రిపేర్ చేయాల్సి ఉండడంతో రెరెండు రోజుల పాటు కృష్ణాజలాలు సరఫరా చేయలేక పోతున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఈ విషయం గమనించి సహకరించాలని కోరారు.

బాలికా విద్యకు ప్రాధాన్యమివ్వాలి

- సీడీపీఓ పద్మావతి

తిరుమలగిరి(సాగర్), జనవరి 4: బాలికా విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్ట్ సీడీపీఓ పద్మాతి కోరారు. మండల కేంద్రంలోగల కస్తూర్బా పాఠశాలలో గురువారం డిస్ట్రిక్ట్ హబ్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల హక్కులను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఓ కవిత, సూపర్‌వైజర్లు నాగమణి, విజయలక్ష్మి, యాదమ్మ, ఉపాధ్యాయులు సుల్తానా, పుష్పలత పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కేసు

నీలగిరి, జనవరి 4 : మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని నల్లగొండ ట్రాఫిక్ సీఐ డానియల్ హెచ్చరించారు. వాహనాలు నడుపుతూ పట్టుబడిన 21మంది మైనర్ల తల్లిదండ్రులకు గురువారం జిల్లా ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు, లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వవద్దని ఆయన సూచించారు.

నేడు బీఆర్ఎస్ మండల సమావేశం

మర్రిగూడ,జనవరి 4 :మండల కేంద్రంలోని విజయ గార్డెన్స్‌లో శుక్రవారం బీఆర్ఎస్ మండల స్థాయి ముఖ్య నాయకులు,కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్ తెలిపారు. స్థానికంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమావేశానికి హాజరవుతారని వెల్లడించారు.బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

తల్లి మందలించిందని కుమారుడి ఆత్మహత్య

శాలిగౌరారం, జనవరి 4 : తల్లి మందలించిందని కుమారుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటన మండలంలోని పెర్కకొండారంలో గురువారం జరిగింది. శాలిగౌరారం ఎస్ఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన మాచర్ల ఆండాలు కుమారుడు శ్రీకాంత్(27) కొన్నేళ్లుగా గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. ఈక్రమంలో కొన్ని రోజులుగా రోజు మద్యం తాగి దుబారగా తిరుగుతుండగా తల్లి ఆండాలు మందిలించింది. దాంతో మనస్తాపానికి గురైన శ్రీకాంత్ బుధవారం పంచాయతీ మోటర్ పెట్టి వస్తానని వెళ్లి అక్కడే పురుగుల మందు తాగడంతో అపస్మారక స్థితికి వెళ్లాడు. అక్కడే పడి ఉన్న శ్రీకాంత్‌ను అటుగా వెళ్తున్న వారు గమనించి సమాచారం గ్రామస్తులకు ఇచ్చారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోని ద్విచక్రవాహనంపై నకిరేకల్ దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీశ్ పేర్కొన్నారు.

'ఆధార్' అవస్థలు

- తెల్లవారు జాము నుంచి కేంద్రాల వద్ద క్యూకడుతున్న జనం

దామరచర్ల ఆధార్ కేంద్రం వద్ద తెల్లవారుజామున నాలుగు గంటలకు వేచి ఉన్న వివిధ గ్రామాల ప్రజలు

దామరచర్ల, జనవరి 4: ఆధార్‌కార్డుల అప్‌డేట్, కొత్త వారికి ఆధార్ కార్డు కోసం ప్రజల కుస్తీ పట్లు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలు, కొత్త రేషన్ కార్డు కోసం ఆధార్ కార్డు అవసరమై ఉండడంతో మండల కేంద్రంలోని ఆధార్ నమోదు కేంద్రం వద్ద రద్దీ కొనసాగుతున్నది. దాంతో ఆధార్ కేంద్రం నిర్వాహకులు టోకెన్లు అందిస్తున్నారు. అయితే ముందుగా వచ్చిన వారికే ఆరోజుకు సంబంధించిన టోకెన్లు లభిస్తుండడంతో గ్రామాల ప్రజలు తెల్లవారుజామున 4 గంటలకే ఆధార్ కేంద్రానికి వచ్చి క్యూ కడుతున్నారు. చంటి పిల్లలతో వస్తున్న తల్లులు, వృద్ధులు, పిల్లలు చలికి వణకుతూ ఇబ్బందులు పడుతున్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

బ్రెయిలీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కరావు

నల్లగొండ రూరల్,జనవరి 4: అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ జయంతిని గొల్లగూడలోని సూరదాసు భవన్‌లో గురువారం నిర్వహించారు. డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోయినపల్లి జగన్మోహన్‌రావు, పెండ్యాల దామోదర్ రావు, నాగులవంచ వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నీలగిరి: జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో లూయిస్ బ్రెయిలీ చిత్ర పటానికి జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీఆర్డీఓ కాళిందిని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంధ ఉద్యోగి బాలయ్యను సన్మానించారు.

ఘనంగా అనగాష్టమి వ్రతం

మిర్యాలగూడ రూరల్, జనవరి 4 : మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లోని దత్తాత్రమంలో గురువారం అనగాష్టమి వ్రతాన్ని భక్తులు సామూహికంగా నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ప్రతాప్, సభ్యులు మట్టయ్య, సోమయ్య, జానకిరాముడు, అంజిబాబు, విక్రం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దరఖాస్తుల డిజిటలైజేషన్‌పై అవగాహన

అడవిదేవులపల్లి, జనవరి 4 : ప్రజాపాలనలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయడంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లకు బుధవారం మండల కేంద్రంలో మండల ప్రత్యేకాధికారి పి.శ్రీకాంత్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ఈ నెల 6న ముగుస్తుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు ఇవ్వని వారు రెండు రోజుల్లో అధికారులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీఓ మసూద్‌షరీఫ్ పాల్గొన్నారు.

హాలియాలో అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

హాలియా, జనవరి 4 : అయోధ్య రామ జన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన అక్షింతలను గురువారం హాలియాలో రామభక్తులు, మహిళలు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్చకులు గోవర్ధనా రాఘవాచార్యులు, వెంకటాచార్యులు, రమణశర్మ, భక్తులు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి'

నల్లగొండరూరల్, జనవరి 4: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శి, వికసిత్ భారత్ జిల్లా ప్రభారీ కె. మాణిక్ రాజ్ పిలుపునిచ్చారు. మండలంలోని దోమలపల్లిలో వికసిత్ భారత్ యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే లక్ష్యంగా ప్రధాని మోదీ లక్ష్యం అన్నారు. అనంతరం వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేసి పథకాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా స్థాయి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ పీడీ కాళిందిని, డీఏఓ శ్రవణ్, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కూమార్, వికసిత్ భారత్ యాత్ర కోఆర్డినేటర్లు శ్రీదేవి రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీఎంఓలో బీసీ అధికారులను నియమించాలి

- జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడటౌన్, జనవరి 4: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో బీసీ అధికారులను నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. సీఎంఓలో బీసీ అధికారులకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ సంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని స్థానిక మహాత్మాజ్యోతిబాపులే విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన కార్యాలయంలో అధికారుల నియామకంలో బీసీలకు మొండిచేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో సమర్థులు ఉన్నప్పటికీ ఆయన వివక్ష చూపడం సరికాదన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు యాదవ్, సైదులు, రవి, అంజి పాల్గొన్నారు.

రాములమ్మకు ప్రముఖుల నివాళి

హాలియాలో చిట్టిపోలు రాములమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ , ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

హాలియా, జనవరి 4 : జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి తల్లి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం హాలియాలోని చైతన్య ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన సంతాప కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ హాజరై రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ సలహాదారుడు ఆవుల పురుషోత్తం, నాయకులు యడవల్లి మహేందర్‌రెడ్డి, కేతావత్ భిక్షానాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, పోశం శ్రీనివాస్‌గౌడ్, రావుల లింగయ్య, చాపల సైదులు, అబ్దుల్ హలీం, అంజత్‌ఖాన్ పాల్గొన్నారు.

త్వరలోనే కస్తూర్బా పాఠశాల భవనం ప్రారంభం

- ఎంపీపీ అనుముల పాండమ్మ

త్రిపురారం, జనవరి 4: మండలంలోని కంపసాగర్ మోడల్‌స్కూల్ ఆవరణలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆర్థిక సాయంతో నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని ఈ నెలాఖరుకు ప్రారంభిస్తామని ఎంపీపీ అనుముల పాండమ్మ తెలిపారు. గురువారం పాఠశాల భవనాన్ని జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, ఎంఈఓ బాలాజీనాయక్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కొత్త భవన నిర్మాణం పూర్తయినందున పాఠశాలను ఇంటర్మీడియట్ వరకు పెంచడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఎంఈఓకు సూచించారు. వారి వెంట ముడిమల్ల బుచ్చిరెడ్డి, పాఠశాల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఏఈ రవీందర్‌రెడ్డి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

వధువు కావలెను
అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35Y. M.Sc., M.Ed. జూ॥, డిగ్రి కాలేజీ ప్రైవేట్ లెక్చరర్, 20 వేలు, ఆస్థి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638